ప్రేమంటే నిజంగా ఏమంటే  ఇదంటూ ఎట్టా చెప్పగలం
ప్రేమించే యదల్లో నిజంగా ఏముందో పదాల్లో ఎట్టా చూపగలం
తొలి చినుకుల తడి ఇది అని తొలి కిరణపు తలుకిదని
తొలి వలపుల తలపు ఇదని ఎట్టాగ పోల్చడం  ॥ ప్రేమంటే ॥

ఊటీ కైనా చెమటలు పట్టే హీటుంది ఈ ప్రేమలో
ఉప్పెన కైనా ఒనుకులు పుట్టే ఊపుంది ఈ ప్రేమలో
వెనుతిరగని వేగాలలో తోలి కదలిక ఏనాటిదో
మును పెరగని రాగాలతో పిలిచిన స్వరమేమంటదో
జత కుదిరిన క్షణ మిదనీ ముడి బిగిసిన గుణ మిదని
కథ ముదిరిన విధ మిదని ఎట్టాగ తేల్చడం
ప్రేమంటే నిజంగా ఏమంటే  ఇదంటూ ఎట్టా చెప్పగలం

శంకరుడైనా కింకరుడైనా లోంగాలి లా దాటికి
పండితుడైనా పామరుడైనా పసివాడి సయ్యాటికి
తుది ఎరుగని ప్రేమాయణం మొదలెపుడని ఊహించడం
గత చరితల పారాయణం గతులెన్నని వివరించడం
పరులెరగని అనుభవమై పద పదమను అవసరమై
పయనించే ప్రణయ రథం ఎక్కడకు పరుగు తీయునో  ॥ ప్రేమంటే ॥

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy